

# మనం

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం | 31 | అక్టోబర్ | 2023 | పేజీలు : 7


## నామినేషన్ ప్రక్రియకు సిద్ధంగా ఉండాలి

-నోడల్ అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలి

-ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదు

-సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్




2 లో



పోలీసుల అదుపులో నిందితుడు

- ఎంపి కొత్తపై హత్యాయత్నం
- కడుపులో గుచ్చుకున్న కత్తి
- అప్రమత్తమైన గన్‌మెన్
- పోలీసుల అదుపులో నిందితుడు
- ఒక్కసారిగా జిల్లాలో అలజడి
- హుటాహుటిన ఆసుపత్రికి మంత్రి హరీష్
- ఆసుపత్రిలో పరామర్శించిన ముఖ్యమంత్రి కేసీఆర్



ఆసుపత్రిలో కొత్త ప్రభాకర్‌రెడ్డిని పరామర్శిస్తున్న మంత్రి హరీష్‌రావు

# కత్తి కలకలం

సిద్దిపేట, అక్టోబర్ 30, మనం న్యూస్ ప్రతినిధి: దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి , ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో హత్యాయత్నం సంఘటన జిల్లాలో కలకలం రేపింది. ప్రశాంతంగా సాగుతున్న ప్రచారంలో దుండగుడు కత్తి దూసాడని తెలుసుకొని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా కంగుతిన్నారు. ఇప్పటి వరకు గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రచారంలో హత్యాయత్నానికి ప్రయత్నించడం అన్ని రాజకీయ పార్టీలను, ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీని తీవ్ర భయాందోళనలకు గురి చేసిందనే చెప్పవచ్చు. రోజువారి ప్రచారంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి షేక్‌హ్యాడ్ కోసం వచ్చి క్షణాల వ్యవధిలో కత్తితో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన గన్‌మెన్ ఆ సంఘటనను అడ్డుకోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని చెప్పవచ్చు. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడికి పాల్పడిన దుండగుడిని చితకబాది పోలీసులకు అప్పగించారు బిఆర్ఎస్ కార్యకర్తలు.

**-పోలీసుల అదుపులో నిందితుడు**

ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడింది మిరుదొడ్డి మండలం పెద్దచెప్యాల గ్రామానికి చెందిన గటాని రాజుగా గుర్తించామన్నారు పోలీస్ కమీషనర్ శ్వేత. ప్రశాంతంగా సాగుతున్న ప్రచారంలో రాజు మిగతా 2లో..



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రభాకర్‌రెడ్డి

## ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వస్తున్నాం

-బూటకపు హామీలను నమ్మవద్దు

-ఎన్నికల ప్రచారంలో దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి




2 లో

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్పక పాటించాలి

-భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్

సంగారెడ్డి, అక్టోబర్ 30, మనం న్యూస్: రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. సోమవారం ఆయన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమీషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల అవుతుందని, నవంబర్ 3 నుండి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్‌ల స్వీకరణకు ఆర్ఓ కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్‌ల స్వీకరణ సమయంలో సమయ పాలన పాటించాలన్నారు. వచ్చిన ప్రతి నామినేషన్



వివరాలను తప్పకుండా ఆన్‌లైన్‌యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలన్నారు. స్వతంత్ర అభ్యర్థులకు గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులకు మిగతా 2లో..

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



మొదటి పేజీ తరువాయి..

గుర్తులు కేటాయించే సమ యంలో అధికారులు అప్రమ త్తంగా ఉండా లన్నారు. నా మినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత అవసరమైన బ్యాలె ట్ పేపర్ల తయారీ, బ్యాలెట్ యూనిట్లు, పోస్టల్ బ్యాలెటు సిద్ధం చేసుకో వాలని, అభ్యర్థుల సమక్షంలో ఈవిఎం యంత్రాల రెండవ ర్యాండ మైజేషన్ చేపట్టాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన భద్రత కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద జాబితా అభ్యర్థులకు రాజకీయ పార్టీలకు అందించాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నా రు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తూచ తప్పకుండా అమలు చేయాలని, సి విజల్ యాప్‌ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలన్నారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ జరగకుం డా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల తనిఖీల్లో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలన్నారు. 10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేస్తే ఐటి అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిబంధనలకు లోబడి నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను 24 గంటల్లోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తు ప్రణాళికతో పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, రిట్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియకు సిద్ధంగా ఉండాలి



సంగారెడ్డి, అక్టోబర్ 30, మనం న్యూస్ః నవంబర్ 3వ తేదీ నుండి శాసన సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేసుకొని సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఆయన అధికారులు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడా రు. అభ్యర్థులు నామినేషన్ల సమర్పణ సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమర్పించాల్సిన అఫిడవిట్‌లు, సమర్పించే సమయం వంటి వివరాలను తెలియజేయాలన్నారు. నామినేషన్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, సువిధ ద్వారా అన్ని రకాల అనుమతులు పొందేందుకు అన్ని పార్టీల అభ్యర్థులకు అవగాహన కల్పించాలని, సి విజిల్ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పోలింగ్ సమయంలో, పోలింగ్‌కు ముందు రోజు తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ రోజు ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలో తెలియజే యాలన్నారు. అదేవిధంగా ఓటరు స్లిప్పులు, ఫోటో ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ నవంబర్ 20 లోగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల వాతావరణం కనిపించేలా సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాధురి, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కత్తి కలకలం

మొదటి పేజీ తరువాయి..

ఒక్కసారిగా కత్తితో దాడికి పాల్పడ్డాడని, వెంటనే అప్రమత్తమైన గన్‌మెన్, స్థానికులు అతనికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారన్నారు. రాజుకు గా యాలు కాగా అతన్ని కూడా ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తున్నామని, సంఘ టనపై పూర్తి స్థాయి విచారణ జరుపుతున్నామన్నారు.

### వెనువెంటనే స్పందించిన మంత్రి హరీష్‌రావు

దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగిందని తెలుసుకున్న మంత్రి హరీష్‌రావు వెనువెంటనే సంఘటనా స్థలానికి వాయువేగంతో చేరుకున్నారు. నారాయణఖేడ్ వెళ్తున్న క్రమంలో విషయాన్ని తెలుసుకున్న హరీష్‌రావు వెనువెంటనే ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. గజ్వేల్‌లో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తున్నారని తెలుసుకొని నేరుగా ఆసుపత్రికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. పేగుకు గాయం కావడంతో ఎలాంటి ఇన్ఫెక్షన్ సోకకుండా ఆపరేషన్ నిర్వహించగా ఐసియుకు తరలించినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో దాడులు మంచి పద్ధతి కాదని, దీని వెనుక ఎవరున్నారో వెనువెంటనే విచారణ చేయాలన్నారు.

### పరామర్శించిన సీఎం కేసీఆర్

దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగిందని తెలుసుకున్న కేసీఆర్ వెనువెంటనే విషయంపై ఆరా తీశారు. జుక్కల్ సభలో పాల్గొనే సమయంలోనే విషయం తెలియడంతో సభా వేదికపైనే దాడులు మంచి పద్ధతి కాదంటూ ఇప్పటికైనా ఆపకుంటే తాము మొదలు పెడితే తట్టుకోలేరంటూ వార్నింగ్ కూడా ఇచ్చారు.



కత్తిగాయంతో వాహనంలోకి ఎక్కుతున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి

### దుబ్బాక బంద్

కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిని నిరసిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు చేయడంతోపాటు మంగళవారంనాడు దుబ్బాక బంద్‌కు పిలుపునిచ్చింది బిఆర్ఎస్.



## నిరంతర పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ

**కలెక్టరేట్‌లో ప్రత్యేక నిఘా విభాగం**

**ఫిర్యాదులకై 1950 టోల్‌ఫ్రీ కేంద్రం ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్**

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 30, మనం న్యూస్ః సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా జరగనున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా జరిగే ఎన్నికల ప్రక్రియను నిరంతరం సిసి కెమెరాల ద్వారా మానిటరింగ్ చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 1950 ఎన్నికల ఫిర్యాదుల టోల్ ఫ్రీ నెంబర్‌ను, చెక్‌పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ సిస్టమ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా వివిధ పద్ధతుల్లో ఎన్నిక ప్రక్రియను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఓటర్ల నుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించడానికి ప్రత్యేకంగా 24 గంటల పాటు 1950 టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. దీని ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 14 చెక్‌పోస్టుల వద్ద గల సిసి కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంటుందన్నారు. కలెక్టర్ వెంట ఈడియం ఆనంద్‌తోపాటు తదితరులు ఉన్నారు.



## ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వస్తున్నాం

దౌల్తాబాద్, అక్టోబర్ 30, మనం న్యూస్ః రాబోయే ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని ఎన్నికల ప్రచారంలో కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండలంలోని గాజులపల్లి, దొమ్మాట, ముత్యంపేట, సూరంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో డప్పుచప్పుళ్లతో మహిళలు బోనాలు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటుందో నియోజకవర్గంలో కూడా అదే పార్టీ నాయకుడు గెలిస్తే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఒక్కసారి దుబ్బాక ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలు మాయమాటలకు మరోసారి మోసపోవద్దని, కాంగ్రెస్, బీజేపిలు అధికారంలో ఉన్నపుడు అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలని, రైతులకు మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మించుకున్న తర్వాత దౌల్తాబాద్ మండలంలో చెరువు కుంటలను నింపి రైతులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం తెరాస ప్రభుత్వం అని ఆయన సూచించారు. అంతకుముందు గాజులపల్లి గ్రామంలో దక్షిణ కాశీ కైలాస ఈశ్వరాలయంలో శ్రీశ్రీ కొడకండ్ల శ్రీరామ్ శర్మ గురుదత్త పీఠాధిపతితో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంగాధర్ సంధ్య రవిందర్, జెడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పిఏసిఎస్ ఛైర్మన్ వెంకట్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్య పరిష్కరించి పట్టాలిచ్చే వరకు ఓట్లు అడగవద్దు

కొండాపూర్, అక్టోబర్ 30, మనం న్యూస్‌: మా భూ సమస్య పరిష్కరించి పట్టాలిచ్చేంత వరకు మా గ్రామానికి ఓట్లు అడగడానికి ఎవరూ రావద్దని కొండాపూర్ మండల పరిధిలోని మాందాపూర్ గ్రామ రైతులు అన్నారు. సోమవారం మాందాపూర్ రైతుల సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేసిన ప్రభుత్వం వెంటనే పట్టాలిచ్చిన తర్వాత ప్రచారానికి రావాలని గ్రామస్తులు అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. యాదవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సర్వే నెంబర్ 22లో గత ప్రభుత్వం 2005లో మన్మోహన్‌సింగ్ చేతుల మీదుగా ప్రతి కుటుంబానికి 20 గుంటలు, ఒక ఎకకరా చొప్పున ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. అలాగే 2018లో కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూ ప్రక్షాళన పేరుతో మా పట్టాపాస్‌పుస్తకాలు నిలిపివేయడం జరిగిందని, గత రెండు మూడు సంవత్సరాలు ఎంఆర్‌ఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ





తిరుగుతున్నా ఎలాంటి స్పందన లేదన్నారు. ఇప్పుడున్నటువంటి ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేరు. ఇకనైనా మా సమస్యపై స్పందించి మా అవసరం మీకు కావాలనుకుంటే మా గ్రామంలో ఉన్నటువంటి భూ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఏకకంఠముగా మేము ఏ నిర్ణయం తీసుకోవాలో మేమందరం ఆలోచిస్తున్నామన్నారు. కాబట్టి ఇప్పుడు ఉన్నటువంటి నాయకులు మా వద్దకు రావాలనుకున్నప్పుడు మా సమస్య పరిష్కరించే రీతిగా ప్రయత్నం చేయాలని ఏక కంఠంగా తీర్మానం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె. రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, రైతులు అమూర్తమ్మ, శాంతమ్మ, ఏసమ్మ, సుజాత, మరియమ్మ చంద్రయ్య, రామయ్య, ఆనందం తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

బెజ్జంకి, అక్టోబర్ 30, మనం న్యూస్‌: బెజ్జంకి మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన బీజేపి కార్యకర్తలు మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని, బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మీరంతా పార్టీలో చేరడం శుభ పరిణామమన్నారు. అభివృద్ధిని చూసి ఓటేయాలని, రాష్ట్రంలో సీఎం కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు.

## ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి అమానుషం

**బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి**




బెజ్జంకి, అక్టోబర్ 30, మనం న్యూస్‌: మెదక్ ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం ఏచయడం అమానుషమని బెజ్జంకి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డికి వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీల నాయకులు ఈ ఘాతుకానికి ఒడిగట్టారన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపును ఆపలేరన్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేసిన, చేయించిన నిందితులను వెంటనే శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.



## దుబ్బాకలో గెలిచేది బీజేపియే

**-మీ అందరి ఆశీస్సులతో దుబ్బాకను మరింత అభివృద్ధి చేస్తా**

**-ఎమ్మెల్యే రఘునందన్‌రావు**



దుబ్బాక, అక్టోబర్ 30, మనం న్యూస్‌: వచ్చే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో మరోసారి గెలిచేది బీజేపి పార్టీయే అని దుబ్బాక ఎమ్మెల్యే, దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. సోమవారం రోజున అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని తాళ్లపల్లి, నగరం గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక ప్రజలు తనకిచ్చిన చిన్నపాటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తనశక్తికి మించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో సైతం మరోసారి భారీ మెజార్టీతో మీ అందరి ఆశీస్సులతో గెలిపించినట్లయితే దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అన్నింటా అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానన్నారు. ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ తనపై ఉండాలని, మీకు సేవ చేయడంలోనే నాకు సంతోషం ఉంటుందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటేస్తే అవి ప్రజలకు చేసేదేమీ ఉండదని, కావున ప్రజలు కమలం గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని ఆయన కోరారు.

## సంగారెడ్డి జిల్లా బీజేపి ఇంచార్జ్‌గా ప్రభు చావ నియామకం



పటాన్‌చెరు, అక్టోబర్ 30, మనం న్యూస్‌: భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్‌గా కర్ణాటక శాసనసభ్యులు ప్రభుచావను నియమించారు. ఈ మేరకు సోమవారం బీజేపి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాకు చెందిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ముందుకు వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కాషాయ జెండ ఎగురవేసేందుకు ప్రజల్లోకి బీజేపి పథకాలను తీసుకువెళ్లాల్సిన ప్రణాళికలపై చర్చించారు. నియోజకవర్గంలో నందీశ్వర్‌గౌడ్ బరిలో ఉండగా అభ్యర్థిని ఎలా గెలిపించాలనో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జె. రంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, పటాన్‌చెరు ప్రబారి దిలీప్ నాయక్, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆడెల్లి రవిందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యు సహదేవ్, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు మాధురి ఆనంద్, కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపాలిటీ మహిళా మోర్చ అధ్యక్షురాలు మాధురి ఆనంద్, కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన సిపిఐ నేత



చేర్యాల, అక్టోబర్ 30, మనం న్యూస్‌: చేర్యాల పట్టణ కేంద్రంలో అనాథ మహిళ రోడ్డుపై దొరికిన అరటి పండ్లను తినుకుంటూ జీవనం గడుపుతున్న అనాథ మహిళకు మూడు పూటలా భోజనాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ భోజనాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. దీంతో పలువురు ఆయనను అభినందించారు.



# మేరీ మిట్టీ మేరా దేశ్ కార్యక్రమానికి కొమురవెల్లి యువకుడు



కొమురవెల్లి, అక్టోబర్ 30, మనం న్యూస్ః భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాలలో భాగంగా 'ఆజాది కా అమృత్ మహోత్సవ్' ముగింపు వేడుకల సందర్భంగా దేశ వ్యాప్తంగా ఢిల్లీలో అక్టోబర్ 30, 31న నిర్వహిస్తున్న 'మేరి మిట్టి మేరా దేశ్' కార్యక్రమానికి కొమురవెల్లి మండల కేంద్రానికి చెంది న కటకం అమరేందర్ ఎంపికైనట్లు సిద్దిపేట జిల్లా నెహ్రూ యువవ కేంద్రం జిల్లా యువజన అధికారి మూల రంజిత్‌రెడ్డి, కార్యక్రమ అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సంద ర్భంగా అమరేందర్ మాట్లాడుతూ కొమురవెల్లి ఎంపిడిఓ కొమురవెల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి లోకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సేకరించిన మట్టిని, జిల్లా ఎన్‌వైకె అధికారి రంజిత్‌రెడ్డి కార్యక్రమ అధికారి జి. కిరణ్‌కుమార్ చేతుల మీదుగా తీసుకొని ఢిల్లీకి వెళ్లారు. గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తికి నా దేశం నా మట్టి అనే భావన, దేశంలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి దేశ చరిత్రను, సాధించిన ఘనతను, దేశం కోసం జీవితాలను పణంగా పెట్టి అమరులైన వీరులను ప్రతి ఒక్కరు స్మరించుకొని ఈ కార్యక్రమాన్ని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మంత్రిత్వ శాఖకు దేశవ్యాప్తంగా స్థానిక సంస్థల నుండి మట్టిని సేకరించి కేంద్ర ప్రభుత్వం మట్టితో 'అమృత వాటిక' (మొక్కలు పెంచే వేదికను) ఏర్పాటు చేయడం జరుగుతుం దని, ఇటువంటి గొప్ప అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# మా మద్ధతు చింత ప్రభాకర్‌కే

## ప్రకటించిన రెండవ వార్డు సభ్యులు



సదాశివపేట, అక్టోబర్ 30, మనం న్యూస్ః మా మద్దతు చింత ప్రభాకర్‌కే అని రెండవ వార్డు సభ్యులు తెలిపారు. సదాశివపేట పట్టణంలోని రెండవ వార్డు ఇంచార్జ్ ఎం.డి. ఖాజా పాషా ఆధ్వర్యంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్, బిఆర్‌ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత మన రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణలో 24 గంటల కరెంటు ఇస్తున్నది కేవలం కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి దేశంలోని రాష్ట్రాలన్నీ ముక్కున వేలసుకుంటన్నాయన్నారు. అనంతరం రెండవ వార్డు ప్రజలు తమ మద్ధతు చింత ప్రభాకర్‌కే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి. మున్నా, ఎండి. హబీబ్, ఎండి. షబ్బీర్, ఎండి. తయాబ్, ఎండి. యాదుల్లా, ఎండి. ఖదీర్, ఎండి. అంజిద్, కలాం, సుమీర్, నవీబ్, కెకె బ్రదర్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో అంశాల పర్యవేక్షణకు సోషల్‌మీడియా సెల్

## జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్



సంగారెడ్డి, అక్టోబర్ 30, మనం న్యూస్ః సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎన్నికలతో ముడిపడిన జిల్లాకు చెందిన అంశాలను పర్యవేక్షించడానికి జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సోషల్ మీడియా సెల్ 24 గంటలు పని చేస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియా సెల్ సిబ్బంది ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎన్నికలతో ముడిపడిన అంశాలను నిత్యం నిశితంగా పరిశీలన చేస్తూ ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడినా, ఫేక్ న్యూస్ ప్రచారం చేసినా, అభ్యంతరకర వీడియోలు, సందేశాలు తదితరాలపై ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతందన్నారు. ప్రతి పౌరుడు తమ దృష్టికి వచ్చిన ఎన్నిక ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను జిల్లా సోషల్ మీడియా సెల్ వాట్సప్ నెంబర్ 89774 85055 నెంబర్‌కు వివరాలు తెలపాలన్నారు.

# కొత్తప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం దారుణం

## రోడ్డుపై బిఆర్‌ఎస్ కార్యకర్తల ఆందోళన



దౌల్తాబాద్, అక్టోబర్ 30, మనం న్యూస్ః వచ్చే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలవడం ఖాయమని ప్రతిపక్ష పార్టీలకు పుట్టుకొచ్చి ఆందోళనకు దిగుతున్నారని మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం దుబ్బాక బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయనపై హత్యాయత్నం చేసిన వ్యక్తిపై విచారణ చేసి రిమాండ్ విధించాల్సిందేనని డిమాండ్ చేస్తూ రోడ్డుపై ఆందోళన చేశారు. ప్రతిపక్ష పార్టీలకు భయం పుట్టుకొచ్చి ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని, ప్రజాస్వామ్యంలో ఈవిధంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. దుబ్బాకలో బిఆర్‌ఎస్ ఘన విజయం సాధిస్తుందన్నారు.

# వ్యయ పరిశీలన బృందాలు పూర్తి అవగాహనతో ఉండాలి

## ఖర్చుల వివరాలు నిష్పక్షపాతంగా నమోదు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్




సంగారెడ్డి, అక్టోబర్ 30, మనం న్యూస్ః శాసనసభ సాధారణ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు నిష్పక్షపాతంగా నమోదు చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ కార్యాలయంలో ఆయన వ్యయ పరిశీలన నోడల్ అధికారి, సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వ్యయ పరిశీలన బృందాల పనితీరు, ఆయా పనులపై ఉన్న అవగాహన, నిర్వహిస్తున్న రిజిస్టర్లు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ఆమోదమైన, ఆమోదయోగ్యం కాని ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకు, అకౌంటింగ్ టీమ్ పారదర్శకంగా నమోదు చేయాలన్నారు. నమోదు చేసిన ఖర్చుకు సంబంధించిన ప్రూఫ్స్ ఫైల్ చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబఃనలు తప్పకుండా పాటించాలన్నారు. ర్యాలీలు, సమావేశాలు తదితర ప్రచార ఖర్చులు నిర్ణయించిన ధరల ప్రకారం నమోదుచ ఏయాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి స్థాయి అవగాహనతో, సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యయ పరిశీలన కమిటీ నోడల్ అధికారి తుమ్మ ప్రసాద్, గ్రీవెన్స్ సెల్ అధికారులు బలరాం, కవిత, సహాయ వ్యయ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ ఆర్.యం కార్యక్రమం

సంగారెడ్డి, అక్టోబర్ 30, మనం న్యూస్ః జిల్లాలోని ప్రయాణీకులు వారి సందేహాలను నివృత్తి చేసుకునేందుకు గాను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మెదక్ రీజియన్ రీజనల్ మేనేజర్ ఆధ్వర్యంలో నేడు మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు డయల్ యువర్ ఆర్.యం. కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు రీజియన్ పరిధిలని సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలోని ప్రయాణీకులు వారి సూచనలు, సలహాలను 85003 76267 నెంబర్‌కు ఫోన్ ద్వారా తెలియజేయాలని కోరారు.

# పేదలు ఇండ్లు లేక కమ్యూనిటీ హాళ్లలో ఉంటున్నారు

## -రసమయి ప్రజలను దోచుకుంటే నేను ప్రజా సేవకుడిని

## -బిఎస్పీ అభ్యర్థి నిషాని రామచంద్రం



బెజ్జంకి, అక్టోబర్ 30, మనం న్యూస్ః బిఆర్‌ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ ప్రజలను మోసం చేసి దోచుకుంటాడని, నేను ప్రజల సేవకుడిని అని బిఎస్పీ అభ్యర్థి అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. సోమవారం వడ్లూరు గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఆయన ఓట్లను అభ్యర్థించారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేక ప్రజలు కమ్యూనిటీ హాళ్లలోనే ఉంటున్నారన్నారు. బాలకిషన్ మాత్రం ఫామ్‌హౌజ్‌లలో ఉంటున్నారన్నారు. పక్కా ఇండు లేక తాటిపత్రిలు కప్పుకొని ఉంటుంటే మీకు సిగ్గు లేదా అని ప్రశ్నించారు. బాలకిషన్ పెట్టుబడిదారుల డబ్బులతో, అవినీతి డబ్బులతో పోటీ చేస్తే నేను ప్రజల డబ్బులతో పోటీ చేస్తున్నా అన్నారు. అందుకే ప్రజలు ఒక నోటు ఒక ఓటు ఇవ్వండని అన్నారు. ప్రతి ఇంటి నుండి ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్, బీజేపి అభ్యర్థులు పదవి దాహంతో మూడు పార్టీలు మారారన్నారు. 20 ఏండ్ల నుండి ఒక్క జెండా ఒకే ఎజెండాతోనే ఉన్నానన్నారు. ఈ ప్రచారంలో జిల్లా కార్యదర్శి ఏగొల్ల వెంకన్న గౌడ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి నిషాని రాజమల్లు, మండల అధ్యక్షులు మాతంగి తిరుపతి, సెక్టార్ మిట్టపల్లి రామచంద్రం, బూత్ అధ్యక్షులు వేమన తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన వారిపై
# చర్యలు తీసుకోవాలి

### -ప్రభాకర్‌రెడ్డి గెలుస్తాడన్న భయంతోనే ప్రతిపక్షాల దాడి
### -మిరుదొడ్డిలో బిఆర్ఎస్ నాయకుల ధర్నా

మిరుదొడ్డి, అక్టోబర్ 30, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మిరుదొడ్డి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు సోమవారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా గ్రామపార్టీ అధ్యక్షులు ధర్మారం బాబు మాట్లాడుతూ త్వరలోజరగనున్న ఎన్నికల్లో కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుస్తాడన్న నేపథ్యంలో ప్రతిపక్ష నాయకులు ఇలాంటి దారుణానికి పాల్పడడం సరికాదన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిపై దాడికి పాల్పడ్డ వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఇదే విధంగా వ్యవహరిస్తే మాత్రం బిఆర్ఎస్ కార్యకర్తలు ఊరుకోబోమన్నారు. ప్రతిపక్ష నాయకులపై కూడా ప్రతిదాడులకు దిగుతామని హెచ్చరించారు. సుమారు 2 గంటల పాటు రహదారిపై ధర్నా నిర్వహించడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గొట్టం రాధాకృష్ణ, ధర్మారం మల్లయ్య, ఎలుముల శేఖర్, దార మల్లయ్య, శ్రీనివాస్, గొట్టం స్వామి, అంజయ్య, ఎలుముల స్వామి, సాన యాదగిరి, నక్క సాయ, పయ్యావుల సంతోష్, నేరెళ్ల పర్శరాములు, సత్తు నరేందర్‌రెడ్డి, పిట్ల నాగరాజుతోపాటు తదితరులు ఉన్నారు.



## పిఎసిఎస్ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి



మిరుదొడ్డి, అక్టోబర్ 30, మనం న్యూస్ః ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఇచ్చే రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించారు. పిఎసిఎస్ ఛైర్మన్ లింగాల రాజలింగారెడ్డిని శాలువాతో సన్మానించి మీడియాతో మాట్లాడారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు అనేక లోన్‌లు అందజేయడం జరుగుతుందన్నారు. రైతులకు అందుబాటులో ఎరువులు అందించడం జరుగుతుందన్నారు. రైతులు కో ఆపరేటివ్ బ్యాంకు అందించే సబ్సిడీ ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్లు, మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై దాడిలో పొడేటి నర్సింలుపై ఆరోపణలు సరికాదు

### దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
### బీజేపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు



మిరుదొడ్డి, అక్టోబర్ 30, మనం న్యూస్ః మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై బీజేపి నాయకులు దాడి చేయడం జరిగిందని ప్రచారం చేయడం విడ్డూరంగా బీజేపి మిరుదొడ్డి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో బీజేపి నాయకులతో కలిసి తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం బీజేపిలో చేరిన పొడేటి నర్సింలుపై ఆరోపణలు చేయడం బిఆర్ఎస్ నాయకులకు తగదన్నారు. ఏదేమైనా ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేయడం చాలా బాధాకరమన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు మొగుల్ల మల్లేశం, కమ్మరి స్వామి, కర్ణాకర్, పర్శరాములుతోపాటు ఉన్నారు.

## ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై దాడి ముమ్మాటికీ ప్రతిపక్షాల కుట్రే

### బిఆర్ఎస్ రాష్ట్ర యూత్ వింగ్ నాయకులు ఆలేటి సంతోష్‌రెడ్డి



గజ్వేల్, అక్టోబర్ 30, మనం న్యూస్ః మెదక్ ఎంపి, దుబ్బాక అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తితో దాడి చేయడం ఇది ప్రతిపక్షాల కుట్రే అని బిఆర్ఎస్ రాష్ట్ర యూత్ వింగ్ నా యకులు ఆలేటి సంతోష్ రెడ్డి అన్నారు. సోమవా రం ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ప్రభాకర్‌రెడ్డిని ఎదుర్కోలేకనే దాడి చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయం చూసి తట్టుకోలేక ఇలాంటి దాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి బీజేపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వ్యక్తి దాడి చేశారన్నారు. సీఎం నాయక త్వంలోమంచి క్రమశిక్షణ గల నాయకులు ఎంపి ప్రభాకర్‌రెడ్డి అని, ఆయనకు వస్తున్న ఆదరణ చూసి ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందన్నారు.

## ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాసపాక యాదగిరి



జగదేవ్‌పూర్, అక్టోబర్ 30, మనం న్యూస్ః ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడడం హేయమైన చర్య అని, ఆయనకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వ లేకనే ఇలాంటి దాడులకు ప్రతిపక్షాలు దిగుతున్నాయని మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాసపాక యాదగిరి అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రజలతో, ప్రజల తీర్పుతో గెలిచే ధైర్యం లేక కత్తితో దాడి చేయిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇఆ కత్తులతో పొడుచుకుంటూ పోతే గెలుపు వస్తుందనుకుంటే రక్తపాతాలు మొదలవుతాయన్నారు. ఇలాంటి సిగ్గుమాలిన చర్యలను మానుకోవాలని, నైతిక విలువలు కలిగిన వ్యక్తులుగా ఆలోచించి సక్రమమైన ధ్ధతిలో నడవాలన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

### బిఆర్ఎస్‌లో చేరిన శివాజీ యూత్ సభ్యులు
### బిఆర్ఎస్ జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్



మిరుదొడ్డి, అక్టోబర్ 30, మనం న్యూస్ః జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని కూడవెల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా శివాజీ యూత్ సభ్యులు బీజేపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి యువత బిఆర్ఎస్ వైపు మొగ్గ చూపుతుందన్నారు. ప్రజలు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి, పిఎసిఎస్ ఛైర్మన్ కైలాష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థిపై హత్యాయత్నం

### గజ్వేల్‌లో ప్రాథమిక చికిత్స అనంతరం హైదరాబాద్ తరలింపు



గజ్వేల్, అక్టోబర్ 30, మనం న్యూస్ః దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఉండగా ఒక వ్యక్తి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో హత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే గమనించిన గన్‌మెన్, పార్టీ శ్రేణులు ఆయన్ను వెంటనే గజ్వేల్ ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం దాడి తీవ్రత దృష్ట్యా యశోద ఆసుపత్రికి తరలించారు. నారాయణఖేడ్ సభకు వెళ్తున్న మంత్రి హరీష్‌రావుకు విషయం తెలియగానే వెంటనే ఎంపిని ఫోన్‌లో పరామర్శించి హుటాహుటిన హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## ప్రచార రథాన్ని ప్రారంభం

**-బీజేవైయం మండల అధ్యక్షులు గుర్రం శ్రీధర్**

**-మండల పార్టీ అధ్యక్షులు కోదండం శ్రీనివాస్‌రెడ్డి**



జగదేవ్‌పూర్, అక్టోబర్ 30, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని మదన దుర్గమ్మ ఆలయంలో సోమవారం బీజేవైయం మండల అధ్యక్షులు గుర్రం శ్రీధర్, పార్టీ మండల అధ్యక్షులు కోదండం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచార రథానికి ప్రత్యేక పూజలు నిర్వమించారు. ఈటల రాజేందర్ నాయకత్వాన్ని బలపరిచి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపి ఉపాధ్యక్షులు భీమరి గణేష్, బీజేవైయం ప్రధాన కార్యదర్శి యాదగిరి, బీజేవైయం ఉపాధ్యక్షులు నర్ర రాజ్‌కుమార్, పానకంటి కరుణాకర్‌రెడ్డి, బీజేపి నాయకులు బీమరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత



జగదేవ్‌పూర్, అక్టోబర్ 30, మనం న్యూస్ః మండల కేంద్రంలోని జై భీమ్ నగర్‌లో ఇటీవలే కర్నె నరేష్ మృతి చెందిన విషయం విధిమతే. నిన్న ఇప్ప లక్ష్మినర్సమ్మ చనిపోయిన విషయం తెలుసు కున్న గ్రామశాఖ అధ్యక్షులు బుద్ధనాగరాజు మృతుల కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపి 50 కిలోల బియ్యం, ఆర్థిక సాయం అందించారు. వారి వెంట వార్డు సభ్యులు మచ్చ గణేష్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు గడ్డం కనకయ్య, అలీమ్, జహంగీర్, బషీర్, ఇస్మాయిల్, ఖాజాపాష, కొండయ్య, మచ్చ నర్సయ్య, మచ్చ యాదయ్య, మచ్చ చంద్రయ్య, గడ్డం ఉపేందర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి కార్యకర్తపై బిఆర్ఎస్ నాయకుల దాడి

**-దాడికి స్పృహ కోల్పోయిన కార్యకర్త పెద్ది నవీన్**

**-చికిత్స నిమిత్తం సిద్దిపేట ఆసుపత్రికి తరలింపు**

**-బాధ్యులైన ఇద్దరిపై కేసు నమోదు**

**-అభ్యంతరకర పోస్టులు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు**

**-దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ**

దుబ్బాక టౌన్, అక్టోబర్ 30, మనం న్యూస్ః ఎన్నికల ప్రచారంలో భాగంగా దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై ఓ వ్యక్తి కత్తితో దాడి చేసిన ఘటనపై దుబ్బాక పట్టణ బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్ట్ చేశాడంటూ బీజేపి పార్టీ కార్యాలయంలో ఉన్న పెద్ది నవీన్ అనే కార్యకర్తపై బిఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు నాయకులు విచక్షణా రహితంగా కొట్టడంతో పోలీస్ స్టేషన్‌లో పెద్ది నవీన్ స్పృహ





కోల్పోయాడు. దీంతో వెంటనే నవీన్‌ను దుబ్బాక ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అదేవిధంగా ఆగ్రహంతో ఉన్న బిఆర్ఎస్ కార్యకర్తలు బీజేపికి చెందిన మరో కార్యకర్త రాగుల వినీత్‌గౌడ్‌కు చెందిన కూల్‌డ్రింక్, స్నాక్స్ షాప్‌ను ధ్వంసం చేశారు.

**అభ్యంతరకర పోస్టులు చేస్తే చట్టరీత్యాచర్యలు తప్పవు**

ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తి దాడి జరిగిన ఘటనలో దుబ్బాక మండల కేంద్రానికి చెందిన పెద్ది నవీన్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ పట్ల పలువురు బిఆర్ఎస్ నాయకులు దాడి చేయడం జరిగిందని దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ తెలిపారు. ఈ మేరకు వారు నవీన్‌పై అభ్యంతరకర పోస్ట్‌పెట్టాడంటూ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, నవీన్ తనపై బిఆర్ఎస్ నాయకులు దాడి చేశారంటూ పరస్పర ఫిర్యాదులు చేయడం జరిగిందన్నారు. కాగా ఈ విషయమై ఇద్దరి దరఖాస్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సందర్భంగా యువతతోపాటు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు సోషల్‌మీడియాలో అభ్యంతరకర పోస్టులు చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సంయమనం పాటించాలని ఆయ సూచించారు.

# వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు



## గజ్వేల్‌లో లక్ష మెజార్టీతో కేసీఆర్ గెలుపు ఖాయం

గజ్వేల్, అక్టోబర్ 30, మనం న్యూస్ః బిఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆర్ అండ్ ఆర్ కాలనీలోని పల్లెపహాడ్ గ్రామ సర్పంచ్ నందియా , ఉప సర్పంచ్ నాగరాజు, మాజీ సర్పంచ్ మల్లేశం, మాజీ జెడ్పిటిసి రాములు ఆధ్వర్యంలో సుమారు వంద మందికి పైగా బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఆయన వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. తమ సంపూర్ణ మద్దతు కేసీఆర్‌కే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాములు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నవీన్, చింతకింది కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తిదాడి హేయనీయం

**-హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**-ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి**

**-దుబ్బాకలో బిఆర్ఎస్ నాయకుల ర్యాలీ, ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం**

దుబ్బాక టౌన్, అక్టోబర్ 30, మనం న్యూస్ః నిత్యం ప్రజల కోసం పరి తపించే నాయకుడు, ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే నేత ఎంపి, దుబ్బాక బిఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో కత్తితో దాడి చేయడం హేయనీయమని, దుబ్బాక పట్టణ బిఆర్ఎస్ తరుపున తాము తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై దాడికి నిరసనగా సోమవారం సాయం త్రం బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున దుబ్బాకలో ర్యాలీ నిర్వహించిన అనం తరం ఎమ్మెల్యే రఘునందన్‌రావు దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో కొత్త ప్రభాకర్‌రెడ్డికి ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక, వచ్చే ఎన్నికల్లో వారికి ఓటమి తప్పదనే భయంతోనే ప్రతిపక్ష నాయకులు ఆయనపై



కత్తితో హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. పోలీసులు వెంటనే ఘటనపై దర్యాప్తు జరిపి ఇందుకు కారణమైన వారిని వెంటనే శిక్షించాలని వారు



డిమాండ్ చేశారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు ఓటమి తప్పదనే భయంతోనే ఇలాంటి విఫల యత్నాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై దాడికి నిరసనగా నేడు దుబ్బాక బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని, కావున ప్రజలు, వ్యాపార సంస్థలు బంద్‌లో పాల్గొని సంఘీభావం తెలపాలన్నారు.



## బిఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ సామాజిక సేవకులు వాజిత్ పటేల్

### సాదరంగా ఆహ్వానించిన మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 30, మనం న్యూస్: సిద్దిపేట పట్టణానికి చెందిన మైనార్టీ సామాజిక సేవకులు వాజిత్ పటేల్ రాష్ట్ర ఈజిఎస్ సభ్యులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి హరీష్‌రావు సమక్షంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వాజిత్‌తో పాటు ఆయన అనుచరులు అభు పటేల్, షారూఫ్ పటేల్, లవకుమార్, పాల్ తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి సామాజిక సేవలో భాగస్వామ్య మవుతూ ప్రజలకు సేవ చేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ఇకపై పార్టీ కార్యక్రమాల ద్వారా కూడా ప్రజలకు సేవ చేయాలన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలి

### -రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ



జగదేవ్‌పూర్, అక్టోబర్ 30, మనం న్యూస్: వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ అన్నారు. జగదేవ్‌పూర్ గ్రామశాఖ అధ్యక్షులు బుద్దనాగరాజు ఆధ్వర్యంలో సోమవారం ముఖ్య నాయకులు, కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో యువకులు, కార్యకర్తలు అందరినీ కలుపుకొని పోవాలని సూచించారు. కేసీఆర్‌కు లక్ష మెజార్టీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్, మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండారంగారెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రాచర్ల నరరేష్, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎక్బాల్, మాజీ సర్పంచ్ కొంపెల్లి కర్ణాకర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు మద్దతుగా సింగారం గ్రామస్తుల తీర్మానం



గజ్వేల్, అక్టోబర్ 30, మనం న్యూస్: గజ్వేల్ నియోజకవర్గం ఆర్ అండ్ ఆర్ కాలనీలోని సింగారం గ్రామానికి చెందిన గ్రామస్తులంతా వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కే తమ మద్దతు ప్రకటిస్తామంటూ గులాం అహ్మద్ ఆధ్వర్యంలో సోమవారం తీర్మానం చేశారు. ఈ మేరకు తీర్మానం చేసిన కాపీని గజ్వేల్‌లోని ప్రజ్ఞ గార్డెన్స్‌లో ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కౌన్సిల్ సభ్యులు దేవి రవిందర్, ఎక్బాల్ పటేల్, హైదర్ పటేల్, గణపతి స్వామి, గూడూరి రాజు, రుద్రారం సత్యనారాయణ, గొల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే సభలో జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడికి తీరని అవమానం!

### -25 ఏళ్ల పైబడి పార్టీకి అవిరాళకృషి
### -కనీసం వేదికపైకి పిలువని వైనం
### -తీవ్ర మనస్థాపానికి గురైన కార్యకర్తలు, అభిమానులు



మెదక్/పాపన్నపేట, అక్టోబర్ 30, మనం న్యూస్: ఆదివారం జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభ విజయవంతమైన సంగతి తెలిసిందే. ఈ సభకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విచ్చేసి బిఆర్ఎస్ చేస్తున్న అవినీతిని, అన్యాయాన్ని మెదక్ ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని అత్యంత మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాగా సభకు అన్నీ తానై చూసుకుంటున్న మైనంపల్లి నియోజకవర్గంలోనే సీనియర్ నాయకులు, మెదక్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డిని వేదికపైకి పిలవకపోవడం తీరని అవమానంగా కార్యకర్తలు ప్రభాకర్‌రెడ్డి అభిమానులు భావిస్తున్నట్లు తెలుస్తుంది. సుమారు 25 ఏళ్ల పైబడి మెదక్ నియోజకవర్గంలో పార్టీ కోసం అవిరళ కృషి చేస్తున్న ప్రభాకర్‌రెడ్డి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరిగే అన్ని సమావేశాల్లో తనదైన శైలిలో ప్రసంగాలు చేస్తూ కార్యకర్తలను, ప్రజలను కాంగ్రెస్ వైపు ఆకట్టుకునే రీతిలో ముందుకు వెళ్తున్న సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డిని ఇగ్నోర్ చేయడం పార్టీకి తీవ్ర నష్టం కలిగించే అంశమే. ఓ సందర్భంలో కంఠారెడ్డి తిరుపతిరెడ్డితోపాటు పలు పార్టీల మండల అధ్యక్షులు అధికార బిఆర్ఎస్‌లోకి వెళ్లినప్పటికీ నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీని వీడకుండా పాపన్నపేట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరకుండా స్పష్టమైన భరోసా ఇస్తూ పార్టీని కాపాడిన వ్యక్తిని గుర్తించకపోవడం బాధాకరమని నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. మొన్నటి వరకు పార్టీకి సపోర్ట్‌గా ఉన్న ప్రభాకర్‌రెడ్డి, మామిళ్ల ఆంజనేయులు, చిన్నశంకరంపేట పోతురాజు రమణ ఇందులో ఇద్దరు అధికార పార్టీకి దగ్గరవగా ఉన్న మంచి వాక్చాతుర్యం గల నాయకుడిని ఇగ్నోర్ చేయడం పార్టీకి, అభ్యర్థికి నష్టం చేకూరే అవకాశం ఉండొచ్చు. ప్రభాకర్‌రెడ్డి ఒకవేళ ఆరోజే పార్టీ వీడితే పాపన్నపేటలో ఇంచుమించుగా సగం ఖాళీ అయ్యే పరిస్థితి నెలకొనేది. కానీ ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని దృఢ సంకల్పంతో తాను పని చేస్తున్నారు. అటువంటి నాయకులను కోల్పోతే రేపు కాంగ్రెస్ పార్టీ జెండా మోయడానికి కూడా కార్యకర్తలు కరువయ్యే పరిస్థితి రానుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యతనిస్తూనే సంవత్సరాలుగా జెండా మోసిన నాయకులను, కార్యకర్తలను కాపాడుకుంటేనే పార్టీకి, అభ్యర్థి రోహిత్‌కు ప్రయోజనం. మరో విషయం ఏమిటంటే ఎంఎస్ఎస్ఓ సభ్యులకు ఇస్తున్న ప్రాధాన్యత కార్యకర్తలకు ఇవ్వడం లేదని నియోజకవర్గంలో గుసగుసలాడుతున్నారు.

## మెదక్ బరిలో యువజన కాంగ్రెస్?

### -రెబల్ అభ్యర్థిగా రమేష్ గౌడ్ నామినేషన్
### -నేడు మీడియా సమావేశంలో ప్రకటించే ఛాన్స్



మెదక్/పాపన్నపేట, అక్టోబర్ 30, మనం న్యూస్: మెదక్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎం. రమేష్ గౌడ్ కాంగ్రెస్ నుండి రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు సమాచారం. ఈ మేరకు ఆయన నేడు మీడియా సమావేశంలో ప్రకటించనున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో యువజన కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డికి సైతం టికెట్ ఇవ్వకపోవడం, మెదక్ నియోజకవర్గం అభ్యర్థి మైనంపల్లి రోహిత్ ఎంట్రీ తర్వాత నియోజకవర్గంలో కూడా యూత్ కాంగ్రెస్‌కు ప్రాధాన్యత కరువైందని మండల, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను, నాయకులను కనీసం పట్టించుకోవడం లేదన్న కారణాలతోనే నామినేషన్ వేస్తున్నట్లు సమాచారం. కాగా మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ ఏ పిలుపు ఇచ్చినా క్రియాశీలకంగా పాల్గొన్నారు. నియోజకవర్గంలో అనేక ధర్నా రాస్తారోకోల్లో పాల్గొన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇదే కార్యక్రమంలో నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో ఉంచి పార్టీ ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు. ఈచ్ బూత్ ఫాంచ్ యూత్ కార్యక్రమంలో కూడా నియోజకవర్గాన్ని రెండవ స్థానంలో నిలిపారు. రాహుల్‌గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో, రాజీవ్‌గాంధీ క్విజ్ కాంపిటీషన్‌లలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అత్యంత క్రియాశీలకంగా పని చేసి పలువురి మన్ననలు అందుకున్న విషయం అందరికీ తెలిసిందే. కానీ ఈ మధ్య రోహిత్ ఎంట్రీ తర్వాత యూత్ కాంగ్రెస్ నాయకులనుపక్కన పెట్టారని గ్రామ, మండల స్థాయి యువజన కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. కష్టకాలంలో పార్టీని, పార్టీ గుర్తును గడప గడపకు తీసుకువెళ్లిన తమను లెక్కచేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అధికార అహంకారంతో విర్రవీగుతున్న బిఆర్ఎస్

### -ఇష్టం వచ్చినట్టుగా దాడి చేయడం సిగ్గుచేటు
### -నవీన్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
### -దుబ్బాక బీజేపీ మున్సిపల్ ఉపాధ్యక్షులు కిష్టంగారి రమేష్‌రెడ్డి



దుబ్బాక, అక్టోబర్ 30, మనం న్యూస్: మెదక్ ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై ఓ వ్యక్తి కత్తితో దాడి చేస్తే ఆ ఘటనకు సంబంధించి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే బిఆర్ఎస్ నాయకులు అధికార అహంకారంతో ఇష్టం వచ్చినట్లుగా దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అని దుబ్బాక బీజేపీ మున్సిపల్ ఉపాధ్యక్షులు కిష్టంగారి రమేష్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన ఘటనకు సంబంధించి సోషల్ మీడియాలో బీజేపీ కార్యకర్త అయిన పెద్ది నవీన్‌కు అందిన సమాచారాన్ని సాధారణంగానే అందరి మాదిరిగా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగిందని, దీనికే బిఆర్ఎస్ నాయకులు అతిగా ఆలోచించి అమాయకుడైన పెద్ది నవీన్‌ను బీజేపీ పార్టీ కార్యాలయం నుండి బయటకు తీసుకువచ్చి ఇష్టం వచ్చిన రీతిలో విచక్షణ రహితంగా తీవ్రంగా గాయపరచడం జరిగిందన్నారు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లిన నవీన్ అక్కడే స్పృహ తప్పి పడిపోగా వెంటనే దుబ్బాక ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట ఆసుపత్రికి తరలించాల్సిందిగా వైద్యులు సూచించారన్నారు. ఈ మేరకు సిద్దిపేటకు తరలించి చికిత్స అందించడం జరుగుతుందని, సంబంధం లేని విషయంలో కనీస అవగాహన లేకుండా రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ తమదే అనే అహంకారంతో విర్రవీగుతూ దాడులకు పాల్పడుతున్న బిఆర్ఎస్ నాయకులు మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం చేస్తే బాగుండదని ఖబర్దార్ అని హెచ్చరిస్తున్నానన్నారు. అవసరమైతే రాజకీయంగా ప్రజాక్షేత్రంలో ప్రజల మధ్యన పోటీ పడాలి కానీ వ్యక్తుల మీద దాడి చేయడం సిగ్గుచేటని, ఇది వారి చేతకానితనానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు నవీన్‌పై దాడి చేసిన బిఆర్ఎస్ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా బిఆర్ఎస్ నాయకులు తమ అహంకారపూరిత ధోరణిని పక్కన పెట్టి ప్రజాస్వామ్యయుతంగా నడుచుకుంటే బాగుంటుందని హితవు పలికారు.